# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 10, జులై 2023 | 8 పేజీలు


## మంత్రి సబితా ఇంద్రారెడ్డిని
# కలిసిన డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకులు



2 లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిర్మల్, బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భగా అతిథి అధ్యాపకులు ఆటో రెన్యువల్, కన్సల్డెటెడ్ పే కోసం ఆమెను కలవడం జరిగిందని అతితి అధ్యాపకులు తెలిపారు.



వివరాలు 2 లో..

## అన్నదాతలకు....
# తప్పని తిప్పలు



- తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు
- తమకు సమాచారం ఇవ్వకుండానే పాత బకాయిల కింద జమ
- ఆందోళనలో రైతులు

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకం అన్నదాతలకు ఓ వరంలా ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని రైతులకు వ్యవసాయ పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం అందిస్తే బ్యాంక్ అధికారులు మాత్రం శాపతంగా మారుతున్నారు. ఇంద్రవెల్లి, సిరికొండ తదితరల మండలంలో రైతుబంధు కింద జమ అయినా డబ్బులను క్రాప్ లోన్ వడ్డీ కింద నేరుగా బ్యాంక్ అధికారలు జమా చేస్తున్నారు.

## ఏళ్లు గడుస్తున్నా దశమారని
# వంతెనలు

- లోలెవల్ వంతెనలతో తప్పని తిప్పలు
- ఇబ్బందుల్లో ఆయా గ్రామాల ప్రజలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు



2 లో..

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*
వర్షాకాలంలో ఏటా చిన్నపాటి వర్షానికే రహదారులపై లోలెవల్ వంతెనలపై వరద నీరు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏటా ఈ సమస్య ఎదురవుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిష్కరించేవారే లేరని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన లోలెవల్ వంతెనలు ప్రమాద కరంగా మారుతూ ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నా హై లెవల్ వంతెనల నిర్మాణాల ఊసెత్తడం లేదు.కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నా ఈ వర్షాకాలానికి కష్టాలు తీరేలా లేవు. అధిక వర్షాలతో వాగులూ, వంకలు పొంగి ఉధృతి పెరిగినప్పుడు తలమడుగు మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలకు అగిపోతున్నాయి. గతంలో ఈ లోలెవల్ వంతెనపై అక్కడక్కడ లోందలు లోటకలు ఉండడం వల్ల తాత్కా లిక మర మ్మతులు చేసిన అవి కొన్ని సంవత్స రాలు కూడా ఆగలేవు.

## బ్రిడ్జి వచ్చిందనే ఆనందం తీరేలోపే
# కష్టాలు మొదలు

- సంవత్సరాల కల నేరవేరిన వాడుకోవడానికి వీలు లేని పరిస్థితి
- మొదలుపెట్టి మధ్యలోనే వదిలేశారు.
- వర్షాకాలం కావడంతో నానా అవస్థలు పడుతున్న ప్రజలు



2 లో..

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*
నస్పూర్ మున్సిపాలిటీలోని అల్లూరి సీతారామరాజు నగర్ ప్రజల రహదారి కష్టాలు తీరడం లేదు. సంవత్సరాల కళ సాకారమైంది. గుత్తేదారు దానిని మధ్యలోనే అపేయడంతో రోడ్డును వాడుకునే పరిస్థితి లేకుండా పోయింది.

## కన్నుల పండువగా 'మహాలక్ష్మి'
# బోనాల పండుగ

**అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరిన భక్తులు**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయంలో ఆదివారం రోజు ఆషాడ మాస బోనాలను ప్రజలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో నిర్వహించే భోనాల పండుగను వివిధ కాలనీల ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. మహాలక్ష్మి ఆలయ కమిటి చైర్మెన్ కొడుకల గంగాధర్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు ఉదయం నుంచి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. నిర్మల్ పట్టణంలోని వివిధ కుల సంఘాల ప్రజలు మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యం వండి ఆలయంలో అమ్మవారికి చూపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా భాజాభజంత్రీలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చారు.

2లో...

# బ్రిడ్జి వచ్చిందనే ఆనందం తీరేలోపే కష్టాలు మొదలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** నస్పూర్ మున్సిపాలిటీలోని అల్లూరి సీతారామరాజు నగర్ ప్రజల రహదారి కష్టాలు తీరడం లేదు.



సంవత్సరాల కళ సాకారమైంది. గుత్తేదారు దానిని మధ్యలోనే అపేయడంతో రోడ్డును వాడుకునే పరిస్థితి లేకుండా పోయింది. భారీ వర్షాలు కురిసినట్టయితే చుట్టుప్రక్కల ఇళ్లలోకి వరదలు వచ్చి ఇల్లు కూలే పరిస్థితి ఉంది. కట్టిన బ్రిడ్జి ఎత్తులో ఉండడం ఇరుపక్కల డ్రాపింగ్ చేయకపోవడం, వర్షాకాలం మొదల వుతుందని తెలిసినా కూడా అని ప్రారంభించి మధ్యలోనే వదిలేశారు. కాంట్రాక్టర్, గుత్తేదారుల నిర్లక్ష్యం వైఖరికి ఇది నిదర్శనం, చదువు కోసం పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారి పనుల నిమిత్తం వెళ్లేవారు సింగరేణి కార్మికులు, వాహనం చోదకులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. రూర ప్రాంతాలకు వెళ్లి వచ్చేటప్పుడు రాత్రి అయితే ఈ దారి గుండా వెళ్లాలంటేనే ఇబ్బందిగా ఉంది. చిన్న పిల్లలు వయవృద్దులు వెళ్ళలేని పరిస్థితి స్థానిక నాయకులు, ఎమ్మెల్యే ప్రత్యేక్షంగా వచ్చి చూసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కానీ వాళ్లు కూడా కాంట్రాక్టర్‌కి వత్తాసు పలుకుతున్నారని దీని వల్ల అర్థమవుతుందని స్థానిక వాపోతున్నారు. నాయకులు కల్పించుకుని త్వరగా పూర్తి చేసి ప్రజలు ఇబ్బందులను తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

1. పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల భారీ వర్షం వస్తే మురుగు నీరు ఇళ్లలో చేరి ఇబ్బందులకు గురువుతున్నాము. ఆ నీటిలో పాములు కూడా ఇళ్లలోకి వస్తున్నాయి గురి చేయడం సరైన పద్ధతి కాదు.



2. గుత్తేదారును చాలా సార్లు అడిగాం వర్షాకాలం వచ్చింది రెండు నెలల తర్వాత పూర్తి చేస్తాం అంటున్నాడు. అలాంటప్పుడు బ్రిడ్జి వేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదు.



3. ప్రత్యక్షంగా ఎమ్మెల్యే, వార్డు కౌన్సిలర్ కూడా వచ్చి చూసినప్పటికి ఈ సమస్యకి ఎలాంటి పరిష్కారం చూపలేదు. ఓట్ల కోసం మాత్రం వచ్చే నాయకులు మా సమస్యలు పట్టవా, స్థానికంగా ఉండే నాయకులను పట్టించుకొని సమస్యను పరిష్కరిస్తే బాగుటుందని కోరుతున్నాం.



4. ఈ బ్రిడ్డిల నిర్మాణం కమిషన్ల కక్కుర్తి పడి చేసినట్లు అనిపిస్తుంది తప్ప ప్రజల కోసం కాదని అర్థమవుతుంది. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే ఇలాంటి పనులను నాయ కులు కూడా సమర్థిస్తున్నారు. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు ఒక విధంగా గెలిచిన తర్వాత మరోలా ప్రవర్తిస్తున్నారు నాయకులు.





5. నేను ఒక ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్‌ని ఈ బ్రిడ్జి పూర్తి అవ్వకపోవడం వల్ల పాఠశాల బస్సు లోపలికి వచ్చే పరిస్థితి లేదు విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడిందంటే బ్రిడ్జి పై నుండి విద్యార్థులు వచ్చే అవకాశం లేకుండా పోయింది. తల్లిదండ్రులు ఈ దారిగుండా పంపడానికి భయప డుతున్నారు. ఈ బ్రిడ్జి పనిని త్వరగా పూర్తి చేస్తే అందరికి సౌకర్యంగా ఉంటుంది. కాంట్రాక్టర్‌కి ఫోన్ చేస్తే వర్షాకాలం వల్ల పనిపూర్తి చేయలేక పోతున్నామని చెప్తున్నారు. ఎమ్మెల్యే చొరవ చూపి త్వరగా పూర్తి చేయించాలని కోరు కుంటున్నాను.

# అన్నదాతలకు తప్పని తిప్పలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకం అన్నదాతలకు ఓ వరంలా ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని రైతులకు వ్యవసాయ పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం అందిస్తే బ్యాంక్ అధికారులు మాత్రం శాపతంగా మారుతున్నారు. ఇంద్రవెల్లి, సిరికొండ తదితరల మండలంలో రైతుబంధు కింద జమ అయినా డబ్బులను క్రాప్ లోన్ వడ్డీ కింద నేరుగా బ్యాంక్ అధికారలు జమా చేస్తున్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద సాయం చేయాలన్న ఉద్దేశంతో రైతు బంధు పథకాన్ని ప్రవేశ పెట్టేతే రైతుల ఖాతాలోకి మాత్రం చేరడం లేదు. రైతుబంధు డబ్బులు ఎలాగో వస్తాయని ఆశతో అప్పులు చేసి మరి విత్తనాలు కొన్నారు. అయితే బ్యాంక్ అధికారులు మాత్రం క్రాప్ లోన్ వడ్డీ కింద రైతు బంధు డబ్బులు జమ చేస్తున్నారని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. తెచ్చిన అప్పులు తీర్చలేక మరింత అప్పులు పాలవుతున్నారు. ఖరీఫ్ సీజన్ విత్తనాలు, ఎరువులు కొనడానికి డబ్బులు లేక అన్నదాతలు సతమతమవు తున్నారు. బ్యాంక్ రుణాలు మాఫీ చేస్తామన్ని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంక్ అధికారులు రైతుబంధు డబ్బులను తమ బ్యాంక్ ఖాతా కింద జమ చేయడంతో అన్నదాతలు కన్నీరుము నిరయ్యారు. తిప్పలు తప్పడం లేదు. రైతుబంధు వ్యవసాయ పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తే మీరు ఎలా క్రాప్ లోన్ వడ్డీ కింద జమ చేస్తున్నారని పలువురు అన్నదాతలు బ్యాంక్ అధికారుల తీరును ఆగ్రహిస్తున్నారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు స్పందించి రైతు బంధు సహా యాన్ని రైతులకు సహకరించాలని రైతులు కోరుతున్నారు.

## ఏళ్లు గడుస్తున్నా
# దశమారని వంతెనలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** వర్షాకాలంలో ఏటా చిన్నపాటి వర్షానికే రహదారులపై లోలెవల్ వంతెనలపై వరద నీరు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏటా ఈ సమస్య ఎదురవుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిష్కరించేవారే లేరని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన లోలెవల్ వంతెనలు ప్రమాదకరంగా మారుతూ ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నా హై లెవల్ వంతెనల నిర్మాణాల ఊసెత్తడం లేదు. కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నా ఈ వర్షాకాలానికి కష్టాలు తీరేలా లేవు. అధిక వర్షాలతో వాగులూ, వంకలు పొంగి ఉధృతి పెరిగినప్పుడు తలమడుగు మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలకు అగిపోతున్నాయి. గతంలో ఈ లోలెవల్ వంతెనపై అక్కడక్కడ లోందలు లోటకలు ఉండడం వల్ల తాత్కాలిక మరమ్మతులు చేసిన అవి కొన్ని సంవత్సరాలు



కూడా ఆగలేవు. గతేడాది కురిసిన భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసినటువంటి పైన బ్రిడ్జి ఒక పట్టాకు పట్టా వాగులో కలిసిపోయి కొంత మొత్తం లొందగా మారి ఆటోలకు బస్సులకు, టూవీలర్లకు వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలలో ప్రయాణికులు ప్రయాణించేటప్పుడు అయితే తలమడుగు నుంచి ఆదిలాబాద్ వరకు రోడ్డు మంచిగున్న లోలెవల్ బ్రిడ్జిల వల్ల వాహనాలు స్పీడ్‌గా వస్తూ వస్తూ ఒక్కసారిగా ఇక్కడ తలమడుగు వాగు దగ్గర దిగిందంటే ప్రయాణికులు ఎక్కడపడతారో... ఎక్కడ ఆటోలు స్లిప్ అవుతాయో అన్న భయంతో ఆటో డ్రైవర్లు ప్రయానిస్తున్నారు.. తలమడుగు మండలంలోని కొత్తూరు, దేవాపూర్, లింగి, ఆయా గ్రామాలో కూడా బ్రిడ్జిల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవంతెనలపై భారీ వంతెనలు మంజూరు చేయాలని ప్రతి ఎన్నికల్లో కోరుతున్నప్పటికీ హామీ ఇస్తున్న ప్రజాప్రజానిధులు, ఎన్నికల తర్వాత పట్టించుకోవడ లేదని, దీంతో ప్రతి యేటా వర్షాకాలం కష్టాలు తప్పడం లేదని గ్రామీణ ప్రాంతాల లోని ప్రజలు, విద్యార్థులు, వాహన దారులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ మార్గం లోని రోడ్డుపై లోలెవల్ వంతెనల స్థానంలో భారీ వంతెనలు మంజూరు చేయాలని కోరుతున్నారు.

**తాత్కాలిక మరమ్మతులు చేస్తాం...**
**- అరవింద్, ఆర్అండ్‌బీ ఏఈ**

తలమడుగు బ్రిడ్జి మంజూరు కాలేదని, త్వరలో మా గ్రాంట్లు ఏవైనా వస్తే తాత్కాలిక మరమ్మతులు చేస్తాం. డోర్లి గ్రామం నుంచి కప్పర్‌దేవి వరకు రోడ్డు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉంది. దీంతో పాటు బస్టాండ్ రోడ్డు కూడా వేస్తాం. వర్షాలు పడకపోతే నెలలోపే పనులు ప్రారంభిస్తాం.

## కన్నుల పండువగా మహాలక్ష్మి
# బోనాల పండుగ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయంలో ఆదివారం రోజు ఆషాడ మాస బోనాలను ప్రజలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో నిర్వహించే భోనాల పండుగను వివిధ కాలనీల ప్రజలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు. మహాలక్ష్మి ఆలయ కమిటి చైర్మెన్ కొడుకల గంగాధర్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు ఉదయం నుంచి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. నిర్మల్ పట్టణంలోని వివిధ కుల సంఘాల ప్రజలు మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యం వండి ఆలయంలో అమ్మవారికి చూపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా భాజాభజంత్రీలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చారు. అలాగే బంగల్‌పేట్ వార్డు కౌన్సిలర్ బిట్లింగు నవీన్, రాంరావుబాగ్ కౌన్సిలర్ ఆదుముల్ల రమాదేవి పద్మాకర్, బోయవాడ కౌన్సిలర్ చైతన్య(చింటు), కాల్వగడ్డ కౌన్సిలర్ నరేంధర్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులుతీరారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, పిల్లా పాపలతో కుటుంబాలు చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు చర్య చేపట్టారు.

## మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసిన డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిర్మల్, బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భగా అతిథి అధ్యాపకులు ఆటో రెన్యువల్, కన్సల్డేటెడ్ పే కోసం ఆమెను కలవడం జరిగిందని అతితి అధ్యాపకులు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కిశోర్ కుమార్, రాంమోహన్, డాక్టర్ ఎల్మల రంజిత్ కుమార్, తిరుపతిరెడ్డి, రవీంధర్, నరేంధర్, దీప్తి, మౌనిక, ధనుంజయ్, ప్రతీష్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు చదును చేయించిన యువ నాయకుడు రిజ్వాన్

కెరిమేరి, ప్రభాతవార్త

కెరిమెరి: మండల కేంద్రం నుండి చింతకర్ర గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గమాధ్యలో ఇటీవల కురిసిన వర్షానికి మట్టి వచ్చి పేరుకుపోయింది. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. గమనించిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ధనోర ఉపసర్పంచ్ సయ్యద్ రిజ్వాన్ ఆదివారం తన స్వంత నిధులతో బ్లెడ ట్రాక్టర్ సహాయంతో మట్టిని తీయించి రోడ్డుకు చదును చేయించారు. రోడ్డులో ఉన్న మట్టిని తీయించడం పట్ల ఆయన్ని పలువురు వాహనదారులు, ప్రజలు, నాయకులు అభినందిస్తున్నారు.

నిర్మల్ వార్త

# రత్నాపూర్‌కాండ్లి గ్రామంలో ఆర్టీసీ సభ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ మండలం రత్నాపూర్‌కాండ్లి గ్రామంలో విలేజ్‌బస్ ఆఫీసర్ డి.గంగన్న ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని, ఆర్టీసీ ప్రయాణం సుఖవంతమని, ఆర్టీసీ ప్రవేశపెడుతున్న పథకాల గురించి గ్రామ ప్రజలకు విలేజ్ బస్ ఆఫీసర్ డి.గంగన్న తెలిపారు. మహిళలు, వృద్ధుల కొరకు 100 రూపాయలు చెల్లించి టి9 టికెట్ తీసుకుని 60 కిలోమీటర్లు రానుపోను ప్రయాణించవచ్చని, ఇది ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన తెలిపారు. అలాగే 12 సంవత్సరాలలోపు బాలురకు, పదవ తరగతి వరకు చదువుతున్న బాలికలకు ఉచిత బస్‌పాస్‌లు ఇస్తున్నామని, దివ్యాంగులకు ప్రయాణంలో 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు ఇస్తున్నామని, ఈ పాసులు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో రాష్ట్రమంతా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీచర లావణ్య శ్రీనివాస్‌గౌడ్, విడిసి సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.




# కంటికి రెప్పలా కార్మికులను కాపాడుకుంటా

**-మణుగూరు కాలరీస్ కోల్ లోడింగ్ అన్‌లోడింగ్ అండ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 : అన్ని రకాల కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని, కంటికి రెప్పలా కార్మికులను కాపాడుకుంటానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు కో-ఎడ్యూకేషన్ హై స్కూల్ ఆవరణలో జరిగిన మణుగూరు కాలరీస్ కోల్ లోడింగ్ అన్‌లోడింగ్ అండ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల పక్షపాతి అన్నారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా నిలుస్తామని అన్నారు. అనంతరం కార్మికులకు యూనిఫామ్‌ను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సింగరేణి ఓబీ కాంట్రాక్టు కార్మికులు, కోల్ ట్రాన్స్‌పోర్టు గుమస్తాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## త్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

ఖానాపూర్, ప్రభాతవార్త : మస్కాపూర్ పాఠశాలలో 10వ తరగతిలో శివాజీనగర్‌కి చెందిన బలుసు రవికుమార్ కూతురు మంచి జీపీఏ సాధించడంతో పూజితకి త్రిపుల్ ఐటీ బాసరలో సీటు రావడం జరిగింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం తిమ్మాపూర్ ఖానాపూర్ వారి ఆధ్వర్యంలో బలుసు పూజితను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పూజిత మరిన్ని విజయాలు సాధించి వారి తల్లితండ్రులకు, ఖానాపూర్ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని పూజితని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు తిమ్మాపూర్ ఖానాపూర్ అధ్యక్షులు కదుకుంట్ల రవి, లక్ష్మణ్, ఇస్తారి, రాములు, నిమ్మల రమేష్ యువజన సంఘం అధ్యక్షుడు చింతపండు రవి, గూడవుర సందీప్, మున్నూరుకాపు యువజన సంఘం గౌరవ అధ్యక్షులు బి.రవి, కోశాధికారి, సభ్యులు మడిల గంగాధర్, గాండ్ల తిరుమల్, అడుగుల రాజన్న, బి.శ్రీనివాస్, బిసి రమేష్, ఆకుల రాము, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




## టీ-9 టికెట్ సమయాల్లో మార్పులు

**-మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 : మహిళలు, వృద్ధులతోపాటు గ్రామీణ పట్టణ ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన టీ-9 టికెట్ సమయాల్లో మార్పులు చేసినట్లు మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు సీనియర్ సిటీజన్ కోసం తొలి సారిగా అందుబాటులోకి తెచ్చిన ఈ టికెట్ ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వర్తిస్తుందన్నారు. గతంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చెల్లుబాటు అయ్యేదని ప్రయానికుల నుండి వచ్చిన అభ్యర్థనల మేరకు సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పెంపుతూ సంస్థ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. టీ-9 టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ సర్వీస్సుల్లోనూ ప్రయాణం చేసే వెసులుబాటు టీఎస్ ఆర్టీసీ కల్పించిందన్నారు. రూ.100 చెల్లించి ఈ టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో రూ.20 కాంబీ టికెట్‌తో ఎక్స్‌ప్రెస్‌లోనూ ప్రయాణం చేయవచ్చున్నారు. తిరుగు ప్రయాణంలో మాత్రమే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.20 కాంబీ టికెట్ వర్తిస్తుందని ఆయన తెలిపారు.



## లావుడ్యా శాంతి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు

జూలూరుపాడు, జూలై 9 - ప్రభాతవార్త: ఇటీవల తుపాకి కాల్పుల్లో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన లావుడ్యా శాంతి కుటుంబాన్ని వ్యవసాయ శాస్త్రవేత్త ఫణేందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ రాథోడ్‌లు ఆదివారం పరామర్శించారు. మండలంలోని భోజ్యాతండాకు చెందిన శాంతి ఇటీవల నాటు తుపాకీ తూటాకు తీవ్రంగా గాయపడగా హైదరాబాద్‌లోని ఉస్మానియా స్మతిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చారు. తనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న వారు ఆమెను పరామర్శించి తమవంతు సాయంగా రూ.5 వేలు ఆర్థిక అందించి అందించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా కిషన్ లాల్, మాలోత్ గన్యా నాయక్, ధరంసోత్ స్వామి నాయక్, వాంకుడోత్ కిషన్ నాయక్, బదావత్ తావుర్యా నాయక్, హాతీరాం నాయక్‌లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 : మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు లయన్ కముజు చంద్రమోహన్ పుట్టిన రోజు సందర్భంగా నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ ముత్యం రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, పిల్లారిశెట్టి హరిబాబు, మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, గంటా రాధ, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, వి.కృష్ణమోహన్, ప్రకాష్, భూక్య ప్రసాద్, వెంకట్, ఆదిత్య, వి.నాగేశ్వరరావు, గాజుల శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, రమేష్, బాలవెలుగు నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలవెలుగుకు బియ్యం వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 : మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాలకు వేద శ్రీనివాసరావు కళ్యాణిలత దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం 3 క్వింటాళ్ల బియ్యం, ట్యూబ్ లైట్లు అందజేశారు. టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఎండీ నాసర్‌పాషా, ఎస్.కుమారస్వామి, ఎండీ అమీనుద్దీన్, ఎ.మంగిలాల్, వినయ్, షణ్ముఖ ఉపేంద్ర, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కొత్తగూడెం, జూలై 9 - ప్రభాతవార్త: సోమవారం ఐడీవోసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగనుందని డీఆర్వో అశోక చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అన్ని శాఖల అధికారులు ఈ గ్రీవెన్స్‌కు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

## మణుగూరు ఓసీ ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ నందు ఏఐటీయూసీ నూతన ఫిట్ కమిటీని శనివారం రాత్రి పీవీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, వైస్ ప్రసిడెంట్ బి.వీరాస్వామి, ట్రెజరర్ రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, ఎస్‌కే సుభానీ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# పార్టీలు మారేవ్యక్తులకు పదవులు ఇవ్వవద్దు

## కాంగ్రెస్ నాయకులు

*చండూరు రూరల్,9జులై,ప్రభాతవార్త:*

పార్టీలు మారేవ్యక్తులకు పదవులు ఇవ్వవద్దు అని, పార్టీకోసం పనిచేసే కార్యకర్తల్లో గుర్తించి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంచుకొండ సంజయ్,పన్నాల లింగయ్య అన్నారు.ఆదివారం స్థానిక గెస్టహౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో డబ్బులు ఆశించి పార్టీలు మారి వేరేవారికి పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి సీనియర్లను విమర్శించడం సిగ్గుచేటన్నారు.నీతికి నిజాయితీకి మారుపేరు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి తనయురాలు పాల్వాయి స్రవంతి అని అన్నారు. ఆమె ఎన్నికలలో డబ్బులు తీసుకుందని వచ్చిన ఆరోపణల విషయంలో తాము దేవాలయాలలో ప్రమాణాలు చేయడానికి సిద్ధమని అన్నారు.ఎన్నికలలో పార్టీలు మారి,కాంగ్రెస్ పార్టీ గురించి ఎద్దేవా చేసినవారే ఇప్పుడు పార్టీలోకి వచ్చి అధ్యక్ష పదవులు ఆశిస్తున్నారని అన్నారు.ఇలాంటివారికింద మేము పనిచేయలేమన్నారు. పార్టీకోసం పనిచేసేవారికి మేము, మా సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.పాల్వాయి గోవర్ధన్ రడ్డి 30సంవత్సరాల క్రితం పదవులు అమ్ముకుంటూ అంబాని,ఆదానిలను ఆస్తులలో మించేవారని



అన్నారు.పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, స్రవంతి వద్ద పనులు చేయించుకుని ఇప్పుడు వారిని విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఫోర్జరీ సంతకాలతో మండల పార్టీ అధ్యక్షుడు పదవి పొందాడని,అతను పార్టీలో చేరింది మే 30అయితే, మండల పదవికి ఎన్నిక అయ్యింది జనవరి 27లో అని తమ తగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నేర్లకంటి రవి సాగర్,కట్ట అంజయ్య,పన్నాల శ్యామ్, సోము లింగస్వామి, తమ్మడబోయిన రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## బాలు నాయక్

*చింతపల్లి,9జులై,ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఆ గ్రామ సర్పంచ్ బొల్లగొని మల్లమ్మ జంగయ్య సారధ్యంలో దేవరకొండ మాజి ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో తెరాస,బిజెపి నుండి దాదాపు 120 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసగిస్తున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.రాబోయే ఎన్నికలలో బిజెపి,టిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నేటికీ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా



ఎగురవేయడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి కొండూరు భవానిపవన్‌కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ ,చైర్మన్ జ్వాలా నర్సిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి,చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిటిసి సదానందం ,వైస్ ఎంపిపి యాదిగౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షులు మల్లేష్,మాజి జెడ్పీటిసి హరినాయక్, మాజి ఎంపిపి రవి నాయక్,ఎంపిటిసిలు,సర్పంచులు ,వార్డు నెంబర్లు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు

*చండూరు రూరల్,9జులై,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రజల రక్షణ కేవలం గులాబి పార్టీతోనే సాధ్యమని మునుగోడు శాసనప సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు కట్ట రమేష్‌తోపాటు 20కుటుంబాలవారు బిజెపికి రాజీనామా చేసి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.అనంతరం పార్టీలో చేరివారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేపడుతున్న అబి వృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై,నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే అని భావించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో కట్ట నరసింహ,గంట సాత్విక్‌చ కట్ట గణేష్‌లు ఉన్నారు. ఈ కార్య క్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, సర్పంచ్ మెందు ద్రౌపతమ్మ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు మోందు బ్రహ్మానందరెడ్డి, నాయకులు ఆకారపు రవి, జాల వెంకటేశ్వర్లు, జిల్లా ధరరాజ్, కట్ట సైదులు, ఎస్‌కె. జాంగిర్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:*

మండలంలోని అల్వాల్‌పాడ్ గ్రామానికి చెందిన హత్యకు గురైన బొలిగొర్ల వెంకన్న కుటుంబాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని జయవీర్‌రెడ్డి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనవత్ బాస్కర్‌నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, పద్మ, రాంబాబు, సైరానాయక్, హాథిరాం, శివసాయి,లింగయ్య, గంగయ్య ,తదితరులు ఉన్నారు. అదేవిదంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ 10వేల రూపాయలు, పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్ 5వేల రూపాయలు మృతుడి కటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్,ఉప సర్పంచ్ ఆర్.సేవానాయక్, నాయకులు సత్యనారాయణ, వెంకన్న, చెవుల సైదులు, చిన్న మట్టయ్య, చంద్రయ్య, శీను, కడియం సైదులు,తదితరులు ఉన్నారు.



# గ్రామ పంచాయితీలో ఉచిత వైద్యశిభిరం

## .....సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

*త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:*

మండలంలోని గ్రామ పంచాయితీలో రివర్‌హాస్పిటల్ మిర్యాలగూడవారిచే ఉచిత వైద్య శిభిరం ఆదివారం నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన పలువురు స్త్రీ, పురుషులు ఈ వైద్య సేవలను వినియోగించుకున్నారు. ముఖ్యంగా వృధ్దులు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం చాలా సంతోషకరమని, సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎంతోమంది షుగర్,బిపి, ఎముకలు, కీళ్లు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నారని, అదేవిదంగా కంటి చూపు సమస్యతో ఇబ్బంది పడుతున్నా రన్నారు. కంటి సమస్యతో బాధపడేవారికి మరోసారి కంటి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి, వారికితగిన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ వర్షాకాల సీజన్‌లో ప్రజలు తమ ఇంటి పరిసరాలలో మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ నాయకులు, పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కంకణాల

*చింతపల్లి,9జులై,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం గొల్లపల్లి స్టేజి భాగ్యమ్మ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గొల్లపల్లి గ్రామానికి చెందిన కడారి గణేష్,అలివేలు కుమారుడు, కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశైలంగౌడ్, నక్కమోని పరమేష్, నక్కమోని శ్రీను, పెంటమల్ల రాజు, నక్కమోని సత్తారి,యాదగిరి, మల్లేష్, తదితరులు ఉన్నారు.

# రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

## సిపిఎం

*త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:*



గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెపై నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనలు వెల్లువెత్తాయి.ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీగా బయలుదేరి నిరసన వ్యక్తం చేశారు.నిరసనకు సంఘీభావం వ్యక్తం చేసిన సిపిఎం మండల కార్యదర్శి ధైద శ్రీను మాట్లాడుతూ నల్లగొండ సొంత నియోజకవర్గంలో ఎన్నికల్లో పంచాయితీ కార్మికులు ఆయనకు తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య, సిఐటియు మండల కన్వీనర్ నర్సిరెడ్డి,సంఘం మండల గౌరవ అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, అధ్య క్షులు దేవోజు సురేష్,ముత్తమ్మ,వెంకన్న, హుస్సేనమ్మ, శ్రీకాంత్, నాగరాజు, పెంటయ్య, ప్రహ్లాద్, లింగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం:

*త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:*

మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ మేకల శ్యాంసుందర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మేకల వెంకట్, ఉన్నత విద్యకోసం ముగ్గురు పేద విద్యార్థులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

## -జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కష్ణారావు

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త*



రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణ సౌకర్యంతో పాటు అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కష్ణారావు అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతీ పల్లెను అభివృద్ధి చేసే లక్షనయంతో సీఎం కేసిఆర్ గ్రామల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీఠ వేస్తున్నారు అన్నారు. కోయవాగు గ్రామంలో జెడ్పీ నిధులు 10 లక్షల అంచనా వ్యయంతో కబ్రస్తాన్ పీరీల బంగ్లా నుండి కాపువాడ వాటర్ ట్యాంక్ వరకు సీసీ రోడ్డు, రంగారావు ఇంటి నుండి వసీం ఇంటి వరకు డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీపురు శెట్టి శంకర్, సర్పంచ్ చింతపురి లక్ష్మీ, జిల్లా కోఆప్షన్ సిద్దిక్, మండల ఎంపీపీ శంకర్, మాజీ జెడ్పీటీసీ మౌల్కర్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ నికూరె నాగేందర్, కోయవారు మాజీ వార్డు మెంబర్ రఫీక్, బిఆర్ఎస్ నాయకులు కలీం, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మకు ఘనంగా బోనాలు

*జన్నారం, ప్రభాతవార్త*



ఆషాడ మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలోని మహేంద్రలంత కలిసి ఆరాధ్య దైవమైనటువంటి నల్ల పోచమ్మ తల్లికి ఆదివారం రోజున ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. స్థానిక విద్యుత్ స్టేషన్ ఎదురుగా వీర్ల గుట్టపై వెలిసిన స్వయంబు శ్రీ కేతేశ్వర కాంకాలమ్మ సహిత శివాలయ దేవాలయం వద్ద గల నల్ల పోచమ్మ తల్లికి మేదరులంతా బోనాలు సమర్పించారు. దప్పుల వాయిద్యాల నడుమ మహిళలంతా కలిసి పోచమ్మ తల్లి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా వారందరూ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో మహేందర్‌లంతా కలిసి బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తుందని, ఆ తల్లి చూపులు ఎల్లవేళాల అందరిని సుఖ సంతోషాలతో చూడాలని, సమయానుకులంగా వర్షాలు పడేలా చూసి పంటలు బాగా పండాలని అనావృష్టి, అకాలవృష్టి రాకుండా ఉండాలని మళ్లీ వచ్చే సంవత్సరం దాకా అందరు బాగుండాలని వేడుకున్నారు.

# రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

*త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:*




గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెపై నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీగా బయలుదేరి నిరసన వ్యక్తం చేశారు. నిరసనకు సంఘీభావం వ్యక్తం చేసిన సిపిఎం మండల కార్యదర్శి దైద శ్రీను మాట్లాడుతూ నల్లగొండ సొంత నియోజకవర్గంలో ఎన్నికల్లో పంచాయితీ కార్మికులు ఆయనకు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య, సిఐటియు మండల కన్వీనర్ నర్సిరెడ్డి, సంఘం మండల గౌరవ అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, అధ్యక్షులు దేవోజు సురేష్, ముత్తమ్మ, వెంకన్న, హుస్సేనమ్మ, శ్రీకాంత్, నాగరాజు, పెంటయ్య, ప్రహ్లాద్, లింగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దినేష్‌కు నివాళులు అర్పించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

*నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త*

గత సంవత్సరం ఔటర్‌రింగురోడ్డుపై జరిగిన ఘోర కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కుమారుడు రేగట్టె దినేష్ రెడ్డి ప్రధమ వర్ధంతిని ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శబరి గార్డెన్‌లో నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు కార్యక్రమానికి హాజరయి దినేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణాలు చేసే సమయంలో యువత తమ తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారితో పాటు మొత్తం కుటుంబం శోకసంద్రంలో మునగాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు, గాదరి కిషోర్,



విజయసింహారెడ్డి, రవి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, సారా శంకర్, మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య, మనోజ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజుకు చేరిన సమ్మె

# స్థంభించిన పారిశుద్ధ్య పనులు

*నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త*



తమ ఉద్యోగాల రెగ్యులరైజేషన్‌కోసం డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయితీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 4వ రోజుకు చేరుకుంది. గ్రామాలలో ఎక్కడిక్కడే పారిశుద్ధ్య పనులు స్థంభించి పోయాయి. గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికుల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె శిబిరంలో జిల్లా జేఏసి కన్వీనర్ కొండ వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. సమ్మె పాల్గొన్న సిబ్బంది పట్ల నల్లగొండ ఎమ్మెల్యే చులకనగా చూసి సమ్మెను నిర్వీర్యం చేయడానికి ప్రయత్ని స్తున్నారని, వీరి బదులు కొత్తవారిని పెట్టి పని చేయించాలని చెప్పడము అమానుషమని, గౌరవమైన పదవిలో ఉండి పి చేసుకునే వారి పట్ల ఆయన చేసిన వ్యాఖ్యలు గౌరవప్రదంగా లేవని , ఆయన వ్యాఖ్యలను జేఏసి తరఫున ఖండిస్తున్నామని అన్నారు. 4వ రోజుకు సమ్మె చేరుకున్న నేపధ్యంలో సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి సమ్మెను ఆపడానికి విఫల యత్నాలు చేస్తు ఆనరు కానీ జేఏసిని పిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదని, ప్రత్యామ్నాయ యత్నాలు చేస్తే ఊరుకోమని సమ్మెను మరంత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. కనస వేతనం, అర్హత కలిగిన వారికి సహాయ కార్యదర్శులగా నియామకం, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా 10 లక్షలు , ఉద్యోగ భద్రత అమలు చేసి ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేదాకా పోరడుతామని ఆయన అన్నారు. సమ్మెలో అన్ని గ్రామాల పంచాయితీ సిబ్బంది, జిల్లా నాయకులు, మండలి నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్‌పీ కార్యాలయం ప్రారంభం

*హాలియా, ప్రభాతవార్త. జూలై 9:*

హాలియా మున్సిపాలిటీలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని అదివారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి రాజు, జిల్లా ఇన్‌చార్జ్ పంబాల అనిల్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయో ఎన్ని కల్లో బహుజన సమాజ్ ఖపర్టీని ఖసగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు, కవులు, కళాకారులు, మేదావులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ తప్ప కుండా అదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీలోకి సాయిప్రతాప్ నగర్‌కు చెందిన పోగుల సైదిరెడ్డి, దాసరి వినోద్‌లు పార్టీలోకి చేరగా వారికి పార్టీ కండుకా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల సత్య నారాయణరాజు, ఉపాధ్యాక్షులు బతుత్ల ప్రసాద్, ముదిగొండ వెంకటేశ్వర్లు, రమావత్ రమేస్, రేపాక నర్సింహా, కొమ్ము రమేష్, జిలాన మధు, అంఒగోతు శివనాయక్, చరక శివకుమార్, బైరాగి విజయ, ఏర్పుల



గోవిందమ్మ, సంజునాయక్, వలికి సుధాకర్, అదిమళ్ల సత్యనారాయణ, మేదరి శేఖర్, ఏర్పుల నాగరాజు, సింగర్ రమేష్, యడవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

*నిడమనూరు, జూలై 9 ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం జెఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త సమ్మె మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె ఆదివారం నాలుగవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఆదివారం, పండుగ రోజు సెలవు దినంగా ప్రకటించాలని, గ్రామపంచాయితీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు రూ. 19,500 చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాములు, జాయింట్ కార్యదర్శి పుల్లయ్య, కోశాధికారి విజయ్, నరసింహా, రామలింగయ్య, క్రాంతి, శ్రీను, శివ, లింగయ్య, వెంకటమ్మ, సైదమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బెదిరింపులకు భయపడేది లేదు

**సిఐటియు**



ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించి కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

*తిప్పర్తి, జూలై 9, ప్రభాతవార్త:*

గ్రామపంచాయితీ కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్న నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ హెచ్చరించారు. ఆదివారం నాలుగో రోజు సమ్మె తిప్పర్తిలో కనొసాగుతుంది సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్మికుల పట్ల ఎమ్మెల్యే చేసిన మాటలు వెనక్కి తీసుకోవాలని తిప్పర్తిలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శనివారం ఇండ్లూరులో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వారి పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తొలగిస్తామని బెదిరించడం అవివేకమని అన్నారు. 2,50వేల జీతం తీసుకుంటున్న ఎమ్మెల్యేకు రూ. 8500తో గ్రామ పంచాయితీ కార్మికులు ఎలా జీవిస్తారో తెలుపాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఎమ్మెల్యే మాటలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి వారి సమస్యలు తెలియజేసి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇలాగే అసహనపు మాటలు కొనసాగితే ఎక్కడకి వస్తే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంటనే కార్మికులను చర్చలకు తెలిపి వారి న్యాయమైన డిమాండ్స్‌ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షకార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, పీరయ్య, మైసయ్య భిక్షం, పరమేష్, జానమ్మ, మరియమ్మ, అంజమ్మ, కాసాని సైదులు, కల్పన, సైదులు, శాంతాబాబు, శివ, రాజు, లాలు, పర్శరాములు, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

*కట్టంగూర్, జూలై 9 ప్రభాతవార్త*



రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కారం కోసం సమస్యలు వెంటనే పరిష్క రించాలని పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు చిత్తలూరి జానకిరాములు, పొన్న అంజయ్య, కాసర్ల స్వప్నారెడ్డిలు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న సమ్మెలో వారు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానమనేది కార్మికుల శ్రమను దోచుకునేందుకు వెట్టికి ప్రభుత్వం పెట్టిన మరో పేరు అన్నారు. క్యాడర్ల వారీగా 16వేల నుండి 27వేల వరకు వేతనాలను నిర్ణయిస్తూ ప్రతి ఉద్యోగికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు, ఎవరైనా గ్రామ పంచాయతీ కార్మికులు మరణిస్తే 10 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్హత ఉన్న పంచాయతీ కార్మి కులను సహాయ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, జూనియర్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేట్ గా నియమాంకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మె ను విఫలం చేసేం దుకు తాత్కాలిక ప్రాతిపదికన మల్టీపర్పస్ వర్కర్స్‌ని ఎంపిక చేసు కోవాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కానుగు వెంకన్న, కొండయ్య, ఏకుల యాదమ్మ, మేడి మైసయ్య, మేడి లక్ష్మమ్మ, గిరి, పున్నంరాజు వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం

*డిండి, జూలై 9 ప్రభాతవార్త*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) డిండి నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం, ఎబివిపి 75వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శులు గొర్రె కార్తీక్, చింతకుంట్ల మహేష్, నాగిని మధులు మాట్లాడుతూ లక్షల మంది సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా విరాజల్లుతుందని, మారుమూల గ్రామం నుంచి మహానగరాల వరకు విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతుందన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసే సంఘటన ఎక్కడ జరిగినా అనుక్షణం స్పందిస్తుంది ఏబీవీపీ అని అన్నారు. కాలేజీ క్యాంపస్ లో భారత్ మాతాకీ జై వందేమాతరం అని నిలదీస్తే చంపేస్తామని బెదిరించే కాలం ఒకటి నడిచింది ఇప్పుడు భారతదేశంలో అలాంటి పరిస్థితి లేదన్నారు. నల్గొండ జిల్లాలో ఏచూరి శ్రీను, మన్నెం మల్లారెడ్డి, సూర్యాపేటలో కోతి పాపిరెడ్డి, జక్క రవీందర్‌రెడ్డి తోపాటు తెలంగాణలో సుమారు 40 మందికి




పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు జాతీయ వాద సిద్ధాంతం కోసం బలయ్యారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుంటూ గత 75 సంవత్సరాలుగా కార్యకర్తలు జాతీయవాద సిద్ధాంతం కొరకు పనిచేస్తున్నారన్నారు.

## శ్రీ శనీశ్వర దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

*దేవరకొండ,9జులై,ప్రభాతవార్త:*



మహారాష్ట్రలోని శని సింగ పూర్‌లో కొలువుదీరి ఉన్న శ్రీ శనీశ్వర దేవాలయాన్ని ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించినట్లు తెలిపారు.

## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

*మర్రిగూడ, జూలై 9 ప్రభాతవార్త*

కెటిఆర్ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని యండ్లపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు జమ్ముల వెంకటేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వాలు మారినా గీత కార్మికుల రాతలు మారలేదని, మాటలతో ప్రభుత్వాలు కాలం వెళ్లదీస్తున్నాయన్నారు. వృత్తుల్లో అన్నింటికంటే ప్రమాదకరమైన వృత్తి గీత వృత్తి వారిని ప్రభుత్వం నిర లక్ష్యం చేస్తుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో సమయంలో మంత్రి కెటిఆర్ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*డిండి, జూలై 9 ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన కంపిలి లింగమ్మ అనే మహిళ మృతి చెందడంతో డిండికి చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా డిండికి చెందిన 28మంది సభ్యులతో ఏర్పాటైన చేయూత ఫౌండేషన్ నిరుపేదలు మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్,పొట్టబత్తిని వెంకటేశ్,నూనె జనార్ధన్, కొత్త మధు, కొంపల్లి వేణుగోపాల్, దుబ్బ రవి,గౌస్, గుర్రం శేఖర్, పులిజాల రమేష్, మునగపాటి శ్రీను, కాసుల ద్రోణాచారి, చింతపల్లి నరేష్, బికుమండ్ల రంగయ్య, కటికర్ల లింగమయ్య, పొలం శ్రీను, బుషిపాక గోవర్దన్, మల్లేశ్, నూకం అంజనేయులు,అలి వెల్డింగ్, మహేష్, సింకారు సైదా పాల్గొన్నారు.

## సమ్మె విరమించేదిలేదు



*దేవరకొండ,9జులై,ప్రభాతవార్త:*

గ్రామ పంచాయితి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తేలేదని ఏఐటియుసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు చేపట్టే సమ్మె ఆదివారం నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా సమ్మె విరమించాలని అధికారులు బెదిరింపులకు గురి చేయడం సరైంది కాదని అన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. లేనిఎడల ఉధ్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రామస్వామి హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరు వెంకట రాములు, మండల కార్యదర్శి అలమూరు మల్లయ్య, కార్మికులు వీరయ్య, నరసింహ, బోజయ్య,కిషన్, రమేష్, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన నాంపల్లి సిఐగా నవీన్‌కుమార్ భాధ్యతల స్వీకరణ

*మర్రిగూడ, మర్రిగూడ, జూలై 9 ప్రభాతవార్త*



నాంపల్లి సర్కిల్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా అనంతు నవీన్‌కుమార్ ఆదివారం ఉద్యోగ భాధ్యతలు స్వీకరించారు. మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లోని ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సరి ర్కిల్ కార్యాలయ పరిధిలో అన్ని గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, స్వచ్ఛంధ సేవా సంస్థల సభ్యులు తమ వంతు భాధ్యతగా పోలీసులకు సహకరించాలన్నారు. అనంతరం మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి భాధ్యతలు చేపట్టిన సిఐకు పూల మొక్కను స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదు

## - గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్




కడెం, ప్రభాతవార్త :

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు నిర్మల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా కడెం మండలం ఎంపిడివో కార్యాలయం ముందు 4 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. కార్మికులను ఉద్దేశించి గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుంచి గ్రామపంచాయతీ కార్మికులు 11వ పీఆర్‌సిని వర్తింపచేయాలని పోరాటాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మేము నెంబర్ 48ని తీసుకువచ్చి పాఠశాలలను, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పని వారిని వేసింది తప్పా వేతనాలను చెల్లించడంలో ఇతర సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపలేదు. జీవో నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పనిభద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చివేసి పనిభారాన్ని పెంచింది. కార్మికులకు రెండు లక్షల రూపాయల ఇన్సురెన్స్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు. వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోగా గ్రామపంచాయతీ కారఇ్మకులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సురెన్స్, సౌకర్యాలు కల్పించాలని ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు చెల్లించాలని 60 సంవత్సరాలు నిండిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

**అనంతరం బొమ్మెన సురేష్ మాట్లాడుతూ..సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి :**

కారఇ్మక సంఘాలను కలుపుకుని జూలై 6వ తేది నుంచి గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లారని తెలియజేశారు. ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం చర్యలుచేసి గ్రామపంచాయతీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం చొరవచూపాలని హెచ్చరిస్తున్నామన్నారు. నాలుగోరోజుకు సమ్మె చేరుకున్న సందర్భంగా గ్రామాలలో సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు కార్మికులను బెదిరిస్తున్నారు. పద్ధతి మార్చుకోవాలని, జిల్లా కమిటి హెచ్చరిస్తుంది. మండల ఎంపిడివో, పిఆర్‌టియులు అధికారుల వేధింపులు, బెదిరింపులకు భయపడమని కార్మికులు ఈ అధికారులకు హెచ్చరిస్తున్న సమ్మె వర్తక పరిష్కారం అయ్యే వరకు విరమించేది లేదన్నారు. ఈనెల 10వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గోవిందు, మండలాలు, ఉపాధ్యక్షులు మహేష్, ప్రశాంత్, నర్సయ్య, రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

## - వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికై ఈనెల 12న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించలేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఎద్దేవచేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మన ఊరు మనబడి మన బస్తీ మనబడి పథకం వర్తింపచేయాలని, పాఠశాలల్లో వెంటనే స్కావెంజర్ పోస్టులను భర్తీచేసి పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్పోరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి, ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, పాఠశాలలు బంద్‌ను పాటించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఎస్‌బి, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు వి.మహేంధర్, ఎస్.అరవింద్, ఎస్.వెంకటేష్, జె.రాహుల్, ఎస్.కైలాష్, నవీన్, దిగంబర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి మన బోనం ప్రతీక

## -రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పాల్వాయి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని లారీ చౌరస్తా నుంచి సర్ సిల్క్ మహంకాళి అమ్మవారి గుడి వరకు బోనాల పండుగ, జాతర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శోభాయాత్ర నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు బోనాల జాతర శోభాయాత్రలో పాల్గొని బోనాలు ఎత్తుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి బోనాల జాతర ప్రతీక అని, ఆషాఢ మాసంలో ఈ పండుగ సందర్భంగా అమ్మవారి దయవల్ల మన ప్రాంతం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారీ, నాయకులు ఈర్ల విశ్వేశ్వర్ రావు, ముత్తు అశోక్, వలదాసు రమేష్, చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల శ్రీనివాస్, నరేష్, దేశిని కుమార్ గౌడ్, తుమ్మ అనిల్, కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు ఆహ్వానం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

ఇంటర్ సప్లిమెంటరి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీలో చేరడానికి ఈ నెల 14 వతేదీలోపు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మీ నరసింహం తెలిపారు. దురఖాస్తూ సమయంలో విద్యార్థులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుతం డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి మూడవ విడత ప్రవేశాలు జరుగుతున్నందున విద్యార్థులు వాలైనన్ని ఎక్కువ కళాశాలలకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రి కళాశాలలో చేరాలనుకునే విద్యార్థుల సౌకర్యం నిమిత్తం ప్రత్యేకంగా ఆన్‌లైన్ సెంటర్‌ను కళాశాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇతర వివరాలకు 7013607011 ఫోన్ నెంబర్‌ని సంప్రదించగలరు.

# మహిళా ఉద్యోగులందరికి పెరిగిన జీతాలు అమలు చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులందరికి 11వ వేతన ఇప్పందం ప్రకారం పెరిగిన వేతనాలు తక్షణమే అమలు చేయాలని హెచ్ఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మహిళా ఉద్యోగులలో కొంత మందికి మాత్రమే పెరిగిన వేతనాలు చెల్లించారని, శిశు సంరక్షణ, మెటర్నిటీ సెలవులలో ఉన్న మహిళా ఉద్యోగులకు పెరిగిన వేతనాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర నిరాశ గురవుతున్నారని అన్నారు. 2021వ సంవత్సరం నుండి సంస్థలో పనిచేస్తున్నప్పికి తమకు పెరిగిన వేతనాలు ఎందుకు చెల్లించడం లేదని సంబంధిత అధికారులను మహిళా ఉద్యోగుల సంప్రదిస్తే ప్రతి నెల కాకుండా ఏరియర్స్ బకాయిలతో చెల్లిస్తామని దాటవేస్తున్నట్లు తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు విధులు నిర్వహించిన రోజులకు పెరిగిన వేతనాలు చెల్లిస్తూ 7వ తేదీ నుండి 30వ తేదీ వరకు శిశు సంరక్షణ సెలవుల్లో ఉన్న మహిళా ఉద్యోగులకు పదో 10వ వేజ్‌మోర్డు వేతనాలు చెల్లించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎలాంటి షరతులు లేకుండా మహిళా ఉద్యోగులందరికి 11వ వేతన ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లికి బోనం

## -బోనం సమర్పించిన తిమ్మాపూర్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ శివారు నందు గల పోచమ్మ తల్లి గుడి వద్ద తిమ్మాపూర్ రియల్ ఏస్టేట్ వ్యాపారస్తులందరు ఘనంగా బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం ఆదివారం సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా బోనాలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకొని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపార సభ్యులు పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టణంలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలం అయినా బిఆర్ఎస్

## -బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్

మంచిర్యాల, ప్రభాతవార్త

గడపగడపకు బిజేపి కార్యక్రమంలో భాగంగా బిజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఈ రోజు చున్నంబట్టి వాడ 4వ వార్డు శ్రీ కృష్ణకాలనీలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కనీస మౌలిక వసతులు కల్పించడంలో బిఆర్ఎస్ పరిష్కారం అవ్వాలి అంటే ఎమెమ్మెల్యే మారాలి అన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ఇల్లులు కట్టుకొని వేల రూపాయలు టాక్సిల రూపంలో చెల్లించినప్పటికి కూడా కనీసం డ్రైనేజీ, మంచినీళ్లు, రోడ్డులు సరిగ్గా లేకపోవడం వంటి వసతులు కల్పించడం లేదు.స్థానిక సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో బిజేపి కమలం గుర్తుకి ఓటు వేసి బిజేపిని గెలిపిస్తే ఖచ్చితంగా ఈ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు రాకేష్, తాజ్‌ఖాన్, బిజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ, అసెంబ్లి కన్వీనర్ మల్లికార్జున్, పుదారి రమేష్, ముదాం మల్లేష్, హరికృష్ణ, జాడి సత్యనారాయణ, రాకేష్ రెన్వా, రమేష్, అశోక్,చక్రి తదితర నాయకులు పాల్గొన్నారు.



# డాక్టర్ టూ పొలిటికల్..!

- వచ్చే ఎన్నికల్లో ముధోల్ నుంచి పోటీకి డా.కిరణ్ కుమార్ సన్నాహాలు
- ఇప్పటికే పలు పార్టీల నుంచి ఆహ్వానాలు
- మున్నూరుకాపు ఓట్లే లక్ష్యంగా ఎంట్రీ
- రాజకీయాల్లోకి రావాలంటున్న ముధోల్ జనం
- రెండున్నరేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలతో ముందుకు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

దూవేడి తర్వాత దేవుడిగా భావించే డాక్టర్ తన



సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తున్నాడు. డాక్టర్ వృత్తితో అందించే సేవలే కాకుండా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మరింతసేవ చేయాలనుకుంటున్నాడు ఆ యువ వైద్యుడు డాక్టర్ టూ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబో తున్నారా యణ..! ఆయన నిర్మల్ జిల్లా కుభీర్ మండలం నిగ్వా గ్రామవాసి డాక్టర్ కిరణ్ కోమ్రేవార్. ముథోల్ నియోజకవర్గానికి చెందిన మున్నూరు కాపు యువ లీడర్ ఆయన. తండ్రి ఉద్యోగ రీత్యా ఆదిలాబాద్‌లో ఉంటూనే కొడుకులను మంచి చదువులు చదివించాడు. ఆయన బాల్య జీవిత మంతా అక్కడే గడిచిపోయింది. అయినప్పటికీ



సొంత నియోజకవర్గానికి సేవా చేయాలనే దృఢ సంకల్పం పెట్టుకున్నాడు. వృత్తిరిత్యా వైద్యుడు అయిన వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసేందుకు సై అంటున్నాడు.

**ఇదీ నేపథ్యం...**

కుభీర్ మండలం నిగ్వా గ్రామానికి చెందిన నర్సప్ప మేనల్లుడు అయిన కోమ్రేవార్ బాశెట్టిది మున్నూరు కాపు కుటుంబం. ముగ్గురు కుమారులు, రెండో కుమారుడు డా.కిరణ్ కుమార్ కొమ్రేవార్ బాశెట్టి ఉద్యోగ రీత్యా ఆదిలాబాద్‌లోనే చాలా ఏళ్లు పని చేయగా, కిరణ్ బాల్య జీవితమంతా అక్కడే గడిచింది. టెన్త్ వరకు అక్కడ చదివి హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. వైద్యశాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పట్టాపొందారు. అనంతరం ఇంగ్లాండ్‌కు వెళ్లిన ఆయన అక్కడ తన సతీమణి డా.చైతన్యంతో కలిసి క్లినికల్ ట్రయల్స్ విభాగంలో మంచి హోదాలో పనిచేశారు. అయినప్పటికీ అక్కడి పరిస్థితులు ఆయనకు నచ్చలేదు. సొంత స్థలానికి వెళ్లాలనే భావన పెరిగిపోయి కిరణ్ దంపతులు తిరిగి ఆదిలాబాద్‌కు వచ్చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో ఓ పెద్ద ఆసుపత్రిని నెలకొల్పి తనవంతు బాధ్యతగా పేదలకు, తెలిసిన వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఎందరో మందికి ఆర్థిక సహాయసహకారాలు అందిస్తున్నారు.



**సొంత ముధోల్‌పై దృష్టి...**

కాగా డాక్టర్ కిరణ్ కుమార్ మారుమూల ముథోల్ నియోజకవర్గం స్వస్థలం కావడంతో ఆయన దృష్టి ఇటువైపు మళ్లింది. ఇక్కడ మున్నూరుకాపు ఓట్లు ఎక్కువగా ఉండడంతో వచ్చే ఎన్నికల్లో పోటీకి సై అంటున్నాడు. దీంతో గత రెండున్నరేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ స్థాపించాడు. ఇప్పటికరే భైంసా, ఆదిలాబాద్‌లో కోటి దీపోత్సవం నిర్వహించారు. భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత ఏడాది కాలంగా రోగులకు నిత్యాల్పహారం కొనసా గిస్తున్నారు. ముధోల్‌తో పాటు నిర్మల్ జిల్లాలో వందలాది గ్రామాల్లోన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఎండా కాలంలో భైంసా బస్టాండ్‌తోపాటు పలు గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. క్లాత్‌బ్యాగ్‌లు, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఉదారత చాటుకుంటున్నారు. ప్రస్తుతం ముధోల్ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన డాక్టర్ కిరణ్ మాట మారుమోగుతుంది. కాగా పలు పార్టీల నుంచి ఆయనకు ఆహ్వానాలు అందుతున్నాయి. కానీ ఆయన తన అనుచరులు కుల పెద్దలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోబోతున్నారు.

**రాజకీయాల్లోకి రావాలని....**

కాగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లోకి వెళ్తున్న డాక్టర్ కిరణ్ కుమార్‌ను ముధోల్ ప్రజలు రాజకీయాల్లోకి రావాలంటున్నారు. ఇప్పటికే వందలాది గ్రామాల్లో పేదలకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్, వస్తు సామాగ్రి, క్లాత్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. కరోనా టైంలో ఫ్రీగా మాస్కులు అందజేశారు. ఇలా ఆయన చేస్తున్న సేవలకు ప్రజలు ఫిదా అవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీచేస్తే గెలిచే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాను సైతం ఆచితూచి పోటీ చేయబోతున్నారు. ముధోల్ ప్రజలు అవకాశమిస్తే తాను పోటీకి సిద్ధంగా ఉన్నానని చెబుతున్నాడు.

## కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణనను వెంటనే ప్రారంభించాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణనను వెంటనే ప్రారంభించాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణనను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ గణన వల్ల దేశంలో బీసీ కుటుంబాలు ఎన్ని ఉన్నాయి, బీసీ జనాభా ఎంత ఉంది అనేది పూర్తిగా తెలుస్తుందని ఆయన అన్నారు. మరోవైపు బీసీ జనగణన వల్ల బీసీ నాయకులు రాజకీయంగా ముందుకు సాగుతారని, చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. బీసీ జనగణన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర శాసన సభలో తీర్మాణం కూడా చెయ్యడం జరిగిందని ఆయన అన్నారు. బీసీ జనగణన వల్ల ముఖ్యంగా బీసీ యువత విద్యార్థులు కూడా విద్య, ఉద్యోగ అవకాశాల్లో ముందుకు సాగుతారని ఆయన అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ జనగణనను చేపట్టాలని అన్నారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న కొరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలో గల శ్రీ మహాపుణ్య క్షేత్రం అయిన అడెల్లి పోచమ్మ అమ్మవారిని ఆదివారం రోజు కొరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీసమేతంగా దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. వారికి ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందు, ఈవో రంగు రవికిషన్ వారికి పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సీనియర్ అసిస్టెంట్ రమణరావు, బుచ్చన్న, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నా జీవితం ప్రజాసేవకే అంకితం

**- ఆజ్మీర శ్యామ్ నాయక్**

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఇకనై నా జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానని, ఎళ్లవేళలా పూర్తిస్థాయిలో ప్రజలతోనే కలిసి నడుస్తానని, వారి కష్టాల్లో తోడుగా ఉంటానని, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం మాజీ అధ్యక్షులు జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి ఆజ్మీర శ్యామ్ నాయక్ అన్నారు. ఆదివారం ఖానాపూర్ మండలంలోని ఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆయన స్వచ్చంద పదవీ విరమణ, ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖానాయక్ మాట్లాడుతూ శ్యాం నాయక్ దర్శనీకత కలిగిన నాయకుడని, ఆయన ముందుచూపు, దిశా నిర్దేశం వలననే తాను ఎమ్మెల్యేగా గుర్తింపు ఎదిగానని, ఆయన నా జీవిత భాగస్వామి కావడం నా ధన్యతగా బావిస్తున్నానని తెలిపారు. యువతను ఉత్తేజపర్చడంలో ఆయనలో అద్భుతమైన భక్తి ఉన్నదని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల టీఆర్ఎస్ నాయకులు, ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, మార్కెట్ కమిటి చైర్మెన్ పుప్పాల శంకర్, జడ్పిటిసి ఆకుల వెంగాగౌడ్, ఎంపిపి మోహిత్, వైస్ ఎంపిపి వాల్‌సింగ్, మాజీ జడ్పిటిసి రాతోడ్ రామునాయక్, చిట్టిమల్ల భరత్, పలు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే అమ్మ పెద్దమ్మతల్లి

*కడెం, ప్రభాతవార్త :*



ఆషాడమాసం ఆదివారం రోజున కడెం మండలంలోని సింగాపూర్ గ్రామంనందు గల పెద్దమ్మతల్లి ఆలయం వద్ద భక్తులు వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు. తెల్లవారుజాము నుంచి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు వనభోజనాలకు వెళ్తున్న సమయం ఇది. ఇదే సమయంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పెద్దమ్మతల్లి ఆలయం వద్ద భక్తులు ఎవరికి తోచిన రీతిలో వారు మొక్కులు చెల్లించుకుంటూ ఆలయం చుట్టుపక్కన ఉన్న చెట్లకింద వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి ఆ పెద్దమ్మతల్లి దీవెనలు పొందుతుంటారు. ప్రతీ సంవత్సరం ఆదివారంతో పాటుగా గురువారం కూడా భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, తమ తమ మొక్కులు తీర్చుకుంటారని భక్తులు తెలిపారు.

## పార్డి(బి) గ్రామంలోని రాజరాజేశ్వరాలయంలో సప్తహా: కార్యక్రమం

*కుభీర్, ప్రభాతవార్త :*

పార్డీ(బి) గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయంలో ఆదివారం రోజు సప్తహా: కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. సప్తహా కార్యక్రమం క్రమంగా ఏడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఏడురోజులు ప్రతీ ఒక్కరు అన్న దానం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు వి.మోహన్, ఉపాధ్యక్షులు పేరి సురేష్, క్యాషియర్ బిజ్జం సురేష్, ఆలయ కమిటి సభ్యులు, సర్పంచ్,

## అడెల్లి పోచమ్మ ఆలయంలో ప్యారమూర్ భోజన్న ఆధ్వర్యంలో బోనాల జాతర

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలం, అడెల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహా అడెల్లిపోచమ్మకి భక్తిపర్వంతో శివసత్తులు ఆదివారం బోనాల జాతర పెద్ద ఎత్తున అమ్మవారికి సమర్పించారు. వివిధ గ్రామాల నుంచి శివసత్తులు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని, అనంతరం బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో అమ్మవారికి ఆనవాయితీగా బోనాలు సమర్పిస్తామని ప్యారమూర్ దేవుడు భోజన్న తెలిపారు. వీరికి ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందు శాలువతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణరావు, బుచ్చన్న, కమిటి మెంబర్ దేవాయి పాల్గొన్నారు.

